# 9

# పరిశుద్ధాత్మ అంతర్ నివాసము

*“మీ దేహము దేవునివలన మీకు అనుగ్రహింపబడి, మీలోనున్న పరిశుద్ధాత్మకు ఆలయమై యున్నదని మీరెరుగరా? మీరు మీ సొత్తు కారు, విలువపెట్టి కొనబడినవారు గనుక మీ దేహములతో దేవుని మహిమపరచుడి” (1 కొరింథీ. 6:19, 20).*

పరిశుద్ధాత్మ అంతర్ నివాసమును గూర్చి బైబిలు ఏమి చెప్తుతుంది? ఆత్మ యివ్వబడతాడా? ఆత్మను పొందేదెవరు? ఆయన క్రైస్తవులందరిలో నివసిస్తాడా? ఆలాగైతే, ఆయన కేవలం వాక్యం ద్వారా నివసిస్తాడా? వాక్యంతో కూడా నివసిస్తాడా, లేక వాక్యానికి వేరుగా వ్యక్తిగతంగా నివసిస్తాడా? నేడు ఆయన అంతర్ నివాసము యొక్క ఉద్దేశమేమి?

## ఆత్మ యివ్వబడతాడని బైబిలు అంటుందా?

పరిశుద్ధాత్మ యివ్వబడతాడని పలు క్రొత్త నిబంధన లేఖన భాగాలు వాగ్దానమైనా చేస్తాయి లేక ఆయన యివ్వబడినట్టు పేర్కొంటాయి. ఈ భాగము యొక్క ప్రాథమిక ఉద్దేశం ఆయన యివ్వబడతాడని చదవడమే.

(1) “పరలోకమందున్న మీ తండ్రి తన్ను అడుగువారికి పరిశుద్ధాత్మను ఎంతో నిశ్చయముగా అనుగ్రహించు”ను (లూకా 11:13బి). పరలోకమందున్న “మీ” తండ్రి మీకు యిచ్చును అనకుండ, తన్ను “అడుగువారికి” అని ప్రభువు తెలిపారు.

(2) “దేవుడు తాను పంపినవానికి కొలతలేకుండ **ఆత్మ**ననుగ్రహించును” (యోహాను 3:34బి). “తన్ను పంపినవానికి” అనేది గ్రీకులో (లేదట) ఆత్మ అనుగ్రహించబడుతుందని ఈ లేఖనం అంటుందిగాని ఎవరికి యివ్వబడుతుందని చెప్పబడలేదట.

(3) “నేను తండ్రిని వేడుకొందును, మీయొద్ద ఎల్లప్పుడు నుండుటకై ఆయన వేరొక ఆదరణకర్తను, అనగా సత్యస్వరూపియగు **ఆత్మ**ను మీకనుగ్రహించును” (యోహాను 14:16, 17ఎ). ఈ సందర్భంలో క్రీస్తు తన అపొస్తలులతోనే మాట్లాడుతున్నారు – ఆత్మ (ఆదరణకర్త) వారికి అనుగ్రహింపబడునని చెప్పారు.

(4) “మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసు క్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు” (అపొ. 2:38).

(5) “మేమును, దేవుడు తనకు విధేయులైనవారికి అనుగ్రహించిన పరిశుద్ధాత్మయు, ఈ సంగతులకు సాక్షులమై యున్నాము” (అపొ. 5:32). పేతురు “మనకు” అని అపొస్తలులను గూర్చి చెప్పలేదనేది ప్రాముఖ్యమైన వాస్తవం. అయితే “విధేయులైన

వారందరు" పరిశుద్ధాత్మను పొందుదురని చెప్పబడింది.

(6) "మనకు అనుగ్రహింపబడిన పరిశుద్ధాత్మ ద్వారా" (రోమా 5:5). ఇక్కడ "మనకు" అనేది క్రైస్తవులను సూచించిన సర్వనామం – ప్రత్యేకించి ఆపొస్తలులును సూచించింది కాదు. "మనకు" (5:8), "మా" (4:23, 25; 5:3), "మేము" (5:1–3, 6, 8–11) అని పౌలు ఆయా సందర్భాలలో రోమా పత్రికలో ఉపయోగించినవి రోమా క్రైస్తవులకు, మరియు క్రైస్తవులందరికి వర్తించేవి.

(7) "… మన హృదయములలో మనకు **ఆత్మ** అను … అనుగ్రహించెను" (2 కొరింథీ. 1:22).

(8) "… తన కుమారుని **ఆత్మ**ను దేవుడు మన హృదయములలోనికి పంపెను" (గలతీ. 4:6). "తన కుమారుని ఆత్మ పరిశుద్ధాత్మను" సూచిస్తుంది (1 పేతురు 1:11), పాత నిబంధన కాలంలో దేవుని వాక్యాన్ని బయలుపరచినవాడు ఆయనే (అపొ. 1:16; 2 పేతురు 1:20, 21).

(9) "మీకు తన పరిశుద్ధాత్మను అనుగ్రహించిన దేవుడే" (1 థెస్స. 4:8). కొన్ని ప్రాచీన ప్రతులలో "మీకు" అనడానికి బదులు "మనకు" అని ఉంది. దీనితో థెస్సలొనీకయులతో పాటు పౌలు కూడ యిందు చేర్చబడినట్టున్నారు (7 వ వచనం చూడు).[1]

"పరిశుద్ధాత్మ వరము" అన్యజనులమీదికి దిగెను (అపొ. 10:45; 11:17 చూడు). "కృపావరమని" లూకా దీన్ని రికార్డు చేయలేదు. "పరిశుద్ధాత్మ వరము" పొందినట్లు చెప్పాడు. (కృపావరముగా లూకా దాన్ని రికార్డు చేసియుంటే, భాషలతో మాట్లాడేదానికి అది సూచింపబడినట్టుండేది; 1 కొరింథీ. 12:4, 10, 11.) అయితే, వారు "పరిశుద్ధాత్మ వరము" పొందారు. "మనవలె పరిశుద్ధాత్మను పొందిన" వీరు అని పేతురు అన్నాడు (అపొ. 10:47). యూదులవలె "సమానవరము" (అపొ. 11:17) – మరియు వారు పరిశుద్ధాత్మ అనుగ్రహింపబడ్డారు (అపొ. 15:8). ఈ సందర్భములో, "పరిశుద్ధాత్మ వరము" పరిశుద్ధాత్మయే. ఆయనే యివ్వబడినట్టయితే, ఆయననే వారు వరముగా పొంది ఉన్నారు.

అపొ. 2:38లో "పరిశుద్ధాత్మ అను వరము" అనే ప్రయోగం ఉపయోగించబడింది. ముందు చెప్పబడింది, యిది – ఈ రెండు సందర్భాల్లోనివి వేరు వేరు అనుకునేదానికి ఏకారణమూ లేదు. "వరము అనేది పరిశుద్ధాత్మగానే" ఆలోచింపవలసి యుంటుంది. –బైబిల్లోని తేటైన ఉపదేశం దీన్ని వ్యతిరేకించినట్లయితే. అంటే, పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందినవారందరికి అద్భుత శక్తులు యివ్వబడతాయన్నది దీని ఉద్దేశం కాదు, కాని పరిశుద్ధాత్మను మాత్రమే పొందారని దాని ఉద్దేశమైయుంది. ఈ లేఖన భాగంలోని "పరిశుద్ధాత్మ వరము" భాషలు మాట్లాడడాన్ని సూచిస్తుంటే, అపొ. 2:38లోని "పరిశుద్ధాత్మ అను వరము" అనేదానికి కూడ అదే భావం ఎందుకు రాకూడదు?

> ఆత్మ వరములనుండి ఆత్మ అను వరమును మనం తేడా చూడగలిగియుండాలి. పరిశుద్ధాత్మ అను వరము అంటే, పరిశుద్ధాత్మయే ఆయన మెస్సీయా ద్వారా తండ్రిచే యివ్వబడ్డాడు; "పరిశుద్ధాత్మ వరములు" అనేవి ఆత్మ ప్రసాదించే ఆత్మ సంబంధమైన శక్తులు …[2]

అపో. 2:38లో ఉన్న "పరిశుద్ధాత్మ అను వరము" అనే ప్రయోగము మీద J. W. McGarvey యిలా వ్యాఖ్యానం చేశాడు:

> ... వ్యక్తపరచబడిన దానికి అర్థం వరముగా పరిశుద్ధాత్మ; చేయబడిన రిఫరెన్స్ పరిశుద్ధాత్మ అంతర్ నివాసానికి సంబంధించినది, దీనివలన మనము ఆత్మ ఫలములను ఫలించుదుము, యిదిలేకుంటే మనము క్రీస్తువారము కాము.[3]

ఆత్మ అపొస్తలులతో కూడ ఉన్నాడు (యోహాను 14:17) అయితే ప్రభువు యొక్క వ్యక్తిగతమైన పరిచర్య కాలములో వారిలో లేడు (యోహాను 7:39).

## ఆత్మ ఎవరికి యివ్వబడింది?

కొత్త నిబంధన యుగంలో, దేవుడు ఆత్మను కొందరికే యిచ్చాడు. అపొస్తలులకు ఆత్మ యివ్వబడినట్టును (యోహాను 14:17, 26; 15:26; 16:13), అద్భుతములు చేసినవారికి యివ్వబడినట్టును (అపో. 19:6) అంగీకరించడానికి బైబిలు విద్యార్థులలో ఎక్కువ మందికి ఏ సమస్య లేదు. "అద్భుతరూపంలో కాకుండ కూడ దేవుడు యితరులకు ఆత్మననుగ్రహించాడా – అయితే ఎవరికి?" ఈ ద్విముఖ ప్రశ్నకు ఈ క్రింది లేఖన భాగాలు జవాబు చెప్తాయి:

(1) "సత్యస్వరూపియగు ఆత్మను ... లోకము ... పొందనేరదు" (యోహాను 14:17ఎ). "లోకము" అంటే దుష్టుని అధికారము క్రింద ఉన్నవారు (1 యోహాను 4:5, 6; 5:19), క్రైస్తవులు లోక సంబంధులు కానివారై, ఆత్మను పొందుతారు అనేది ప్రభువు యొక్క భావమైయుంది.

(2) "పరలోకమందున్న మీ తండ్రి తన్ను అడుగువారికి పరిశుద్ధాత్మను ఎంతో నిశ్చయముగా అనుగ్రహించును" (లూకా 11:13).

(3) "తనయందు విశ్వాసముంచువారు పొందబోవు **ఆత్మ**ను గూర్చి ఆయన ఈ మాటచెప్పెను" (యోహాను 7:39ఎ). ఆత్మను పొందబోవువారుగా ఈ లేఖనంలో చెప్పబడింది "విశ్వాసముంచువారు" (అంటే, విధేయులు; రోమా 1:5; 16:26), అపొస్తలులకంటె మించిన పరిధిలోనివారు.

(4) "పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు" (అపో. 2:38).

(5) "... దేవుడు తనకు విధేయులైనవారికి అనుగ్రహించిన పరిశుద్ధాత్మయు" (అపో. 5:32).

(6) "మీరు కుమారులైయున్నందున ... . తన కుమారుని **ఆత్మ**ను దేవుడు మన హృదయములలోనికి పంపెను" (గలతీ. 4:6).

(7) "ధర్మశాస్త్ర సంబంధ క్రియలవలన **ఆత్మ**ను పొందితిరా లేక విశ్వాసముతో వినుటవలన పొందితిరా?" (గలతీ. 3:2). వినునప్పుడు దేవుని వాక్యాన్ని విశ్వాసముతో అంగీకరింప నిష్టపడేవారు ఆత్మను పొందుతారని ఈ లేఖనము బయలుపరచుతుంది.

లోకము పరిశుద్ధాత్మను పొందలేదనేది సాధారణమైన నియమం. ఆత్మ అడుగువారికి యివ్వబడుతుంది, అయినా, ఆత్మకొరకు అడగడమే ఆత్మను పొందడానికి కావలసిన షరత్తు కాదు. విధేయత కూడ కావలసియుంది (అపొ. 5:32), ఇందులో విశ్వాసము, మారుమనస్సు, పాపక్షమాపణ నిమిత్తము యేసు నామమున బాప్తిస్మము అవసరమై యుంది.

> దేవుని పిల్లలు కాకముందే అన్యజనులు పరిశుద్ధాత్మ యొక్క శక్తిని పొందారు – అపొస్తలులు చేతులుంచకుండగనే ఆ కార్యం జరిగింది (ఇది సామాన్య నియమానికి మినహాయింపు); బాప్తిస్మము పొంది దేవుని పిల్లలు అవ్వకముందు పరిశుద్ధాత్మ అంతర్ నివాసం చేస్తున్నట్టు ఏ సూచనయు లేదు. పరిశుద్ధాత్మ అను వరమును గూర్చి అపొస్తలుల కార్య గ్రంథములో జరిగిన మార్పులన్నిటి విషయములోవలనే (అపొ. 8:35–39; 16:15, 33; 18:8) మారుమనస్సు, బాప్తిస్మము పాపక్షమాపణతో పరిశుద్ధాత్మను పొందడమనే సామాన్య చట్టం (అపొ. 2:38) వారికిని వర్తిస్తుంది. పరిశుద్ధాత్మ బాప్తిస్మము అనే రెండు సంఘటనలను తప్పించి, పరిశుద్ధాత్మ శక్తిననుగ్రహించడమనే పని అపొస్తలులు చేతులుంచడం ద్వారా జరిగింది (అపొ. 8:14–18; 19:5, 6; 2 తిమోతి 1:6).[4]

## క్రైస్తవులలో ఆత్మ నివాసం చేస్తాడా?

మనకు ఆత్మ అనుగ్రహింబడినట్టయితే, మనం ఆత్మను కలిగినవారమైయుండాలి. పౌలు యిలా అన్నాడు: "ఎవడైనను క్రీస్తు ఆత్మ లేనివాడైతే వాడాయనవాడు కాడు" (రోమా 8:9బి). "మీ దేహము దేవునివలన మీకు అనుగ్రహింపబడి, మీలోనున్న పరిశుద్ధాత్మకు ఆలయమైయున్నదని మీరెరుగరా?" అని కూడ అతడు రాశాడు (1 కొరింథీ. 6:19). "పరిశుద్ధాత్మలో పాలివారై" అనే మాటలను మనం హెబ్రీయులకు రచనలో చదువుతాం (హెబ్రీ. 6:4). మనము ఆత్మ కలిగినవారమై, ఆత్మలో పాలివారమైయుంటే, ఆయన మనతో ఉండాలి.

క్రైస్తవులలో ఆత్మ నివాసంచేస్తాడన్న విషయమైన ప్రశ్నలకు జవాబు చెప్పే కొన్ని లేఖన భాగాలు ఆ క్రింద యివ్వబడ్డాయి:

(1) "దేవుని **ఆత్మ** మీలో నివసించియున్న యెడల మీరు ఆత్మస్వభావము గలవారే గాని శరీర స్వభావము గలవారు కారు" (రోమా. 8:9ఎ).

(2) "మృతులలోనుండి యేసును లేపినవాని ఆత్మ మీలో నివసించినయెడల, మృతులలోనుండి క్రీస్తుయేసును లేపినవాడు చావునకు లోనైన మీ శరీరములను కూడ మీలో నివసించుచున్న తన ఆత్మద్వారా జీవింపజేయును" (రోమా 8:11).

(3) "మీరు దేవుని ఆలయమై యున్నారనియు, దేవుని **ఆత్మ** మీలో నివసించు చున్నాడనియు మీరెరుగరా?" (1 కొరింథీ. 3:16).

(4) "మీ దేహములు దేవునివలన మీకు అనుగ్రహింపబడి మీలోనున్న పరిశుద్ధాత్మకు ఆలయమై యున్నదని మీరెరుగరా … ?" (1 కొరింథీ. 6:19).

(5) "ఆయనలో మీరు కూడ **ఆత్మ**మూలముగా దేవునికి నివాసస్థలమైయుండుటకు కట్టబడుచున్నారు" (ఎఫెసీ. 2:22). ఇతర తర్జుమాలు (Gk.: *en*): "ద్వారా" (KJV)

“వలన” (NIV) దేవుడు మనలో నివసిస్తాడు “లో,” ఆత్మ – “ద్వారా” లేక “వలన” – దీనికి అర్థం ఆత్మ మనలో ఉన్నాడు, మరియు దేవుడు ఆత్మయందున్నాడు.

(6) “మనలో నివసించు పరిశుద్ధాత్మవలన కాపాడుము” (2 తిమోతి 1:14బి).

(7) “... ఆయన మనయందు నివసింపజేసిన ఆత్మ మత్సరపడునంతగా అపేక్షించునా” (యాకోబు 4:5బి). లేఖన భాగంలో “ఆత్మ” అనేది మానవ ఆత్మ అయ్యుండవచ్చు. నరులందరికి ఉన్న “ఆత్మను” గూర్చి ఈ లేఖన భాగము సూచించవచ్చు – తెలుగు బైబిల్లో “ఆత్మ” అనే పదము దేవుని ఆత్మను సూచించుటకు పెద్ద అక్షరాలతో ముద్రించారు.

పరిశుద్ధాత్మ మనలో నివసిస్తాడనేది కాదనలేని వాస్తవం. ఆయన మన హృదయముల లోనికి పంపబడ్డాడు (2 కొరింథీ. 1:22). “హృదయము” అని బైబిలులో ఉపయోగించ బడింది మన ఇన్‌టెలెక్ష్యువల్ కంట్రోలు సెంటర్, పలువిధములైన మానసిక ఉద్వేగాలకు నిలయమైనది:

| | |
|---|---|
| గ్రహింపు | మత్తయి 13:15 |
| ఆలోచనలు | మత్తయి 15:19 |
| ప్రేమ | మత్తయి 22:37 |
| తలంపు | మార్కు 2:6 |
| సందేహము | మార్కు 11:23 |
| కలవరము | యోహాను 14:1 |
| విచారము | యోహాను 16:6 |
| ఆనందించుట | యోహాను 16:22 |
| ఉద్దేశించుకొను | అపొ. 5:4 |
| హృదయాలోచన | అపొ. 8:22; హెబ్రీ. 4:12 |
| విధేయత | రోమా 6:17 |
| విశ్వసించుట | రోమా 10:9 |
| తీర్మానించి స్థిరముగా నిలుచు | 1 కొరింథీ. 7:37 |
| నిశ్చయించుకొను | 2 కొరింథీ. 9:7 |
| ఆదరణ | ఎఫెసీ. 6:22 |
| ప్రోత్సాహము | కొలస్సీ. 2:2 |
| కృతజ్ఞత | కొలస్సీ. 3:16 |
| దోషారోపణ చేయు | 1 యోహాను 3:21 |

## క్రైస్తవులలో పరిశుద్ధాత్మ ఏలా నివసిస్తాడు?

“ఆత్మ క్రైస్తవులలో నివసించునా?” అనేది ప్రధానమైన ప్రశ్నకాదు. అది మామూలుగానే అంగీకరించబడింది. “ఆయన మనలో ఎలా నివసించును?” అనేది అనంగీకారాన్ని రేకెత్తించింది. ఈ అవకాశాలను ఆలోచించు:

(1) ఆయన వాక్యమను ఏజెన్సీ ద్వారా నివసిస్తాడుగాని, వ్యక్తిగా కాదు.

(2) ఆయన వాక్యముతో పాటు నివసిస్తాడు, వ్యక్తిగా నివసించడం కాదు.

(3) ఆత్మయొక్క స్వభావము ఒకనికి కలిగిన దానిబట్టి నివసిస్తాడు, వ్యకిగా కాదు.

(4) ఆత్మ యొక్క స్వభాన్ని ఒకడు పొందిన అంతస్థును బట్టియే గాని, వ్యక్తిగా కాదు.

(5) క్రైస్తవునిలో వ్యక్తిగా ఆయన నివసిస్తాడు.

ఈ ప్రతిపాదనలలో ప్రతిదానిలో కొంత సత్యముంది. పాక్షికమైన సత్యాలను కలిపినప్పుడు, సత్యమంతటిని మనము చూడనారంభించవచ్చు. వాక్యము ద్వారా మనము క్రొత్తగా జన్మించినప్పుడు (1 పేతురు 1:23), మనం దేవుని కుమారులమౌతాము ఆత్మ మన హృదయములలోనికి పంపబడతాడు. వాక్యమునకు వేరుగా ఆయన నివాసము చేయడు, ఎందుకంటే వాక్యము వెళ్లని చోట్లకు ఆయన వెళ్లడు.

మన హృదయములలో విత్తబడిన దేవుని వాక్యాన్ని అపవాది తొలిగింపజూస్తాడు (లూకా 8:12). అంటే, ఆత్మయొక్క ప్రవేశం లేకుండగనే వాక్య ప్రవేశం జరుగుతుందని యిది సూచించాలి. నమ్మునట్లు వాక్యము మనకు సహాయపడుతుంది (రోమా 10:17), నమ్మిక బాప్తిస్మమునకును పాపక్షమాపణకును మనలను నడిపించవచ్చు (అపో. 2:38, 41; 8:12; 18:8). పాపక్షమాపణ తిరిగి ఆత్మను పొందుటకు నడిపింపవచ్చు. అందునుబట్టి, ఆత్మ మనయందు నివసించునట్టు చేయు ఏజెంటు వాక్యము కాదు. ఎందుకంటె వాక్యమును, ఆత్మయు హృదయములోనికి వేరైన సమయాలలో ప్రవేశించుట జరుగుతుంది. మనం రక్షింపబడక మునుపు వాక్యము మన హృదయముల్లో ప్రవేశిస్తుంది, ఆత్మయైతే మనము క్షమింపబడి దేవుని కుమారులుగా రక్షింపబడిన పిమ్మట ప్రవేశిస్తాడు.

ఆత్మ వాక్యముతో నివసిస్తాడు. ఆత్మవలెనే క్రీస్తు మాటలు క్రైస్తవునియందు నివసిస్తాయి (కొలస్సీ. 3:16). వాక్యమును, ఆత్మయు క్రైస్తవుని హృదయములో నివసించు రెండు వాస్తవాలైయ్యున్నవి.

హృదయమందు క్రైస్తవుడు సరియైన స్వభావముగలవాడైయుండాలి (ఫిలిప్పీ. 2:5). సరియైన స్వభావ లక్షణములు ఆత్మ ఫలమైయుంటుంది (గలతీ. 5:22, 23), ఎందుకంటె ఆత్మను దేవుడు మన హృదయములలోనికి కుమ్మరించియున్నాడు (రోమా 5:5) క్రీస్తు వంటి స్వభావము ఆత్మ సందేశము యొక్క ఫలితమైయుంది కాని అదే ఆత్మ కానేరదు. ఆత్మ యొక్క ఉపదేశమును అనుసరించువారమైతిమా, ఆత్మ ఫలముగలవారమై యుందుము (గలతీ. 5:22–25). సరియైన స్వభావమును ఆత్మయు క్రైస్తవునియందు ఉండవలసియుంది. సరియైన స్వభావము ఆత్మ యొక్క బోధను వెంటాడుతుంది కాని అదే ఆత్మయై ఉండదు.

ఈ ప్రతి సంఘటనలోను, ఆత్మయొక్క పని "అదో, యిదో" కాదు కాని "రెండును, మరియు" నైయుంది. ఆత్మయు, వాక్యమును హృదయములో నివసించును – మనకు ఆత్మ యొక్క స్వభావమును తత్వమును కలిగియుండుటతో పాటు.

ఆత్మ మనలో ఎలా నివసిస్తాడో అర్థం చేసికొనడానికి 1 కొరింథీ. 6:19 ముఖ్యమైన లేఖన భాగమైయుంది. ఆత్మ మన దేహములలో నివసిస్తున్నందున మన దేహములు వేశ్యతో కలిసికొన కూడదని పౌలు రాశాడు (1 కొరింథీ. 6:15–19). "మీ దేహము ... మీలోనున్న పరిశుద్ధాత్మకు ఆలయమని మీరెరుగరా" అనే చిత్రము యివ్వబడింది. దేవతలనబడే వాటిని నింపిన దేవాలయాల సంగతి కొరింథీయులకు ఎరుకే. చేతులతో చేయబడిన దేవాలయాల్లో ఆత్మ నివసిస్తాడనే దానికంటె పౌలు రాసింది వారికి బాగా అర్థమైయుంటుంది (అపో. 17:24),

మానవ దేహమనే, దేవాలయంలో ఆయన నివసిస్తాడు.

మనము దేవుని కుమారులమైతిమా, మనలో ఆత్మ ఉన్నాడు. విశ్వాసముద్వారా, క్రీస్తులోనికి మనం బాప్తిస్మం పొందినప్పుడు, దేవుని వాక్యమువలన తిరిగి జన్మించి మనము దేవుని కుమారులమైయుంటాం (గలతీ. 3:26, 27). ఆత్మ యివ్వబడడం దేవుని వాక్యాన్ని అంగీకరించినదానివంటిది కాదు; అది మనం అంగీకరించేదో, నుండి నేర్చుకునేదో, లేక మనలోనుండి వృద్ధిచెందేదో కాదు. దేవుడు మనకు ఆత్మను అనుగ్రహించుతాడు (లూకా 11:13; అపొ. 5:32; రోమా 5:5; 1 కొరింథీ. 6:19; 1 థెస్స. 4:8; 1 యోహాను 3:24). మనము ఆయన పిల్లలమైనందున దేవుడు ఆయనను మన హృదయములలోనికి పంపుతాడు.

ఆత్మ మనలో ఎలా నివసిస్తాడో బైబిలు మనకు తెలుపనందున, బైబిలు ఎక్కడ మాట్లాడుతుందో అక్కడ మాట్లాడకుండ **ఆత్మ**మనలో ఎలా నివసిస్తాడో స్థిరముగా నిర్ధారించవీలుపడదు. మన ఆత్మలు మనలో ఎలా నివసిస్తాయో కూడ మనకు తెలియదు మన ఆత్మలు మనలో ఉన్నందుననే మనకు భౌతికమైన జీవితం ఉంటుంది. లేకుంటే, మనము చచ్చినవారమైయుంటాం (యాకోబు 2:26). అలాగే, పరిశుద్ధాత్మ మనలో ఉన్నందుననే మనకు ఆత్మసంబంధమైన జీవం ఉంటుంది. ఈ వాస్తవాన్ని విశ్వాసం ద్వారా అంగీకరించవలసియుంటుంది.

ఆత్మ మనలో నివసించినట్టయితే, యేసు దేహములో దేవుడైయుండినట్టు – మనకును శరీరమందు దేవత్వం కలిగియున్న సంగతిని కొందరు ఆక్షేపించారు. అది అలాగైతే యితరులు మన యెదుట వంగి మనలను ఆరాధింపవలసివస్తుందని వారంటారు. ఆత్మ ఒక వ్యక్తియైయున్నందును క్రైస్తవులలో ముక్కలుగాను, భాగాలుగాను పంపిణీచేయ వీలుపడదని కూడ వారు ఆక్షేపణ తెలియజేస్తారు.

ఇలా ఆక్షేపణ చేసేవారిలో ఎక్కువమంది – పరిశుద్ధాత్మ ప్రవక్తలలోను అపొస్తలులలోను ఉండినట్టు అంగీకరిస్తారు. ఆయన ఆ మనుష్యులలో ఉండినట్టయితే, వారి వాదము ప్రకారం – అపొస్తలులును ప్రవక్తలును ఆరాధింపబడ్డారా, ఆత్మ చిన్నచిన్న భాగాలుగా వారి మధ్య విభాగింపబడ్డాడా? దేవుడు ఈ మహా విశ్వమంతటిలో ఉండగలవాడై యున్నప్పుడు (కీర్తన 139:7–12), ఆత్మ ద్వారా ఆయన కూడ ఆయన పిల్లలలో ఉండలేడా? దేవుడు సముద్ర దిగంతములలో ఉన్నట్టయితే (9 వ.), సముద్రాన్ని మనం పూజించాలని దాని భావమా? ఎంత మాత్రమును కాదు.

## ముగింపు

లోకములో జీవిస్తున్నప్పుడు, లోకముచేత వారు జయింప బడకుందునట్లు పరిశుద్ధాత్మ క్రైస్తవులలో నివసించునట్లు యివ్వబడ్డాడు. అందునుబట్టి – దిక్చూపునిస్తాడని గాని, భావాలు కలిగిస్తాడని గాని, నేరుగా ఆయన నడిపిస్తాడని దాని అర్థం కాదు. అంతేగాక, అపొస్తలులవలెను ఆది క్రైస్తవులలో కొందరివలెను సూచక క్రియలు మహాత్కార్యములు చేయునట్టు ఆత్మచే నేడు క్రైస్తవులు బలపరచబడతారని కూడ దాని అర్థం కాదు.

ఏదియెలాగున్నా, అద్భుతములు లేని పరిశుద్ధాత్మ యొక్క పని ద్వారా అపవాది చేత ప్రభావితం చేయబడిన ఈ లోకంలో క్రైస్తవులు విజయవంతంగా జీవించుతారు (ఎఫెసీ. 3:16; 1 యోహాను 4:4; 5:19).

సూచనలు

[1]పరిశుద్ధాత్మ మనకు ప్రసాదింపడతాడని సూచించే యితర లేఖన భాగాలు ఉన్నాయి. 1 యోహాను 3:24 యిలా అంటుంది: "... ఆయన మనకనుగ్రహించిన ఆత్మ మూలముగా తెలిసికొనుచున్నాము." "మనము" అనేది రచయితను పాఠకులను చేర్చినందున (3:16, 18, 20), ప్రతేకించి అపొస్తలులను సూచించలేదు. 1 యోహాను 4:13లో మనం యిలా చదువుతాం: "... ఏలయనగా ఆయన మనకు తన ఆత్మలో పాలు దయచేసి యున్నాడు," తిరిగి "మనకు" అని అనడంలో రచయిత పాఠకులు చేర్చబడ్డారు (12వ వచనం గమనించు). [2]F. F. Bruce, *Commentary on the Book of the Acts* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1986), 77. [3]J. W. McGarvey, *New Commentary on Acts of Apostles*, vol. 1 (N.p., 1892; reprint, Delight, Ark.: Gospel Light Publishing Co., n.d.), 39. [4]Owen D. Olbricht, *Baptism: New Birth or Empty Ritual?* (Delight, Ark.: Gospel Light Publishing Co., 1994), 144.

**పరిశుద్ధాత్మ యివ్వబడుట**

| | **పరిశుద్ధాత్మ బాప్తిస్మము** | **అపోస్తలులు చేతులుంచుట** | **పరిశుద్ధాత్మ అంతర్ నివాసము** |
|---|---|---|---|
| **ఎవరు?** | **ఏర్పరచవడిన కొందరు: అపొస్తలులు & కొర్నేలి (& పౌలు?)** అపొ. 2; 10 | **కొందరు మొదటి శదాబ్దపు క్రైస్తవులు** అపొ. 8:12–18; 19:6 | **క్రైస్తవులందరు** అపొ. 2:38; 5:32; గలతీ. 4:6. |
| **ఎలా?** | **క్రీసు** మత్తయి 3:11; యోహాను 1:33 | **అపొస్తులులు** అపొ. 8:18; 19:6; రోమ 1:11; 2 తిమోతీ. 1:6 | **నీటి బాప్తిస్తమందు దేవునిచే పొందుట** అపొ. 2:38; 5:32 |
| **ఏమీ?** | **అద్భుతమైన శక్తి** (అపొ. 2; అపొ. 10) | **పరిమితియైన అద్భుత శక్తి** 1 కోరింథీ. 12:1–10 | **కుమారుని అద్భుతము కాని సంచకరువు** ఎఫెసీ. 1:12–14 |
| **ఎందుకు?** | **దైవసత్యాన్ని బయలు పరచి స్థిరపరచడానికి** యోహాను 14:26; 1 కొరింథీ. 2:13 | **క్రీ.ని.రచన పూర్తియగువరకు సంఘాన్ని నిలిబెట్టడానిక** అపొ. 12–17; హెబ్రీ. 2:3, 4 | **క్రైస్తవులకు సహాయంచేసి బలపరచడానిక** రోమా 8:9–11, 13–15, 26, 27 |
| **ఎప్పుడు?** | **క్రీ.శ.61–63s నిలిచిపోయాయి** ఎఫెసీ. 4:5 | **అపొస్తలులును, వాటిని పొందిన వారును మరణించ డంతో నిలిచి పోయాయి** 1 కొరింథీ.13:8–13 | **కొనసాగూతూ ఉంటుంది** అపొ. 2:38; 5:32; రోమా 8:9; గలతీ. 4:6 |